# అనంతమహిమూడవు

అనంతమహిమూడవు అనంతశక్తివి నీవు యెనలేనిదైవమా

నిన్నేమని నుతింతును .అన్నిలోకములు నీయందు నున్న వందురు

నీ వున్న లోక మిట్టిదని వూహించరాదు యెన్న

నీవు రక్షకుడ విందరిపాలిటికి నిన్ను రక్షించేటివారి నేనెవ్వరి నందును

తల్లివి దండ్రివి నీవు తగుబ్రహ్మాదులకు యెల్లగా నీతల్లిదండ్రులెవ్వరందును

యిల్లిదె వరములు నీ విత్తువిందరికిని చెల్లబో నీకొకదాత చెప్పగ జోటేది .

జీవుల కేలికవు శ్రీవేంకటేశుడవు నీ_ వేవల జూచిన నీ కేయేలికే లేడు

వేవేలు మునులును వెదకేరు నిన్నును నీ వెవ్వరి వెదకేవు నిర్మలమూరితివి.

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla